ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.19-09-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ, జమ్మూ-కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, కర్ణాటక హైకోర్టులకు న్యాయమూర్తులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు.

2. 20వ రోజ్ ఘార్ మేళాలో భాగంగా కొత్తగా నియమితులైన అభ్యర్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియామక పత్రాలను అందజేశారు.

3. రైల్వే భద్రతకు పెద్దపీట వేస్తూ లక్నో డివిజన్ పరిధిలో సుమారు 250 కోట్ల రూపాయలతో 'కవచ్ 4.0' అమలుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.

4. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP జయకేతనం ఎగురవేసింది.

5. 20వ ఆసియా క్రీడలు ఈరోజు జపాన్‌లో వైభవంగా ప్రారంభమయ్యాయి.

**PREZ-JUDGE APPOINTMENT**

ఢిల్లీ, జమ్మూ-కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, కర్ణాటక హైకోర్టులకు 14 మంది జ్యుడీషియల్ అధికారులను - న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం ఈ నియామకాలు చేపట్టినట్లు కేంద్ర న్యాయశాఖ వెల్లడించింది. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తులుగా నివేదితా అనిల్ శర్మ, నిషా సహాయ్ సక్సేనాలు నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఐదుగురిని దిల్లీ

హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా, ఒకరిని జమ్మూ-కాశ్మీర్, లడఖ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించారు. అలాగే మనోజ్ ప్రసాద్, అఖిల్ కుమార్, రామ్ శర్మలు జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనుండగా, కర్ణాటక హైకోర్టుకు మరో ముగ్గురిని అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

**NSD**

**PM-ROJGAR-MELA**

20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఎంపికైన 51 వేలకు పైగా నూతన ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... యువతకు భవిష్యత్ అవకాశాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించడంపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తోందని తెలిపారు.

**PM - 51 ROZGAR**

ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు లక్ష కోట్ల రూపాయల తో 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన 'ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు రెండు కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం లభిస్తుందని చెప్పారు. నేడు భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు.

**PM-ECO SYSTEM**

**NSD**

**RAILWAY KAVACH**

ఈశాన్య రైల్వే పరిధిలోని లక్నో డివిజన్‌కు చెందిన 600 కిలో మీటర్లకు పైగా రూట్‌లలో 'కవచ్ వర్షన్ 4.0' అమర్చేందుకు భారతీయ రైల్వే ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం సుమారు 250 కోట్లు. దీనివల్ల రైళ్ల రాకపోకలకు భద్రతా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయి. పశ్చిమ రైల్వేలోని ఉధ్నా-ఉకాయ్ సోన్‌గఢ్ సెక్షన్‌లో నాలుగు లేన్ల

రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి భారతీయ రైల్వే 133 కోట్లు మంజూరు చేసింది. ఈ బ్రిడ్జి భాగం ఓపెన్ వెబ్ గర్డర్‌తో నిర్మించబడుతుంది.. ఫోర్-లేన్ ఆర్ఓబీ నిర్మాణం వల్ల రోడ్డు ట్రాఫిక్ సులభతరం అవుతుందని, రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొంది.

**NSD**

**25 YEARS - PRAGATI**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు. 'జనసేవ నుంచి దేశసేవ' అనే మంత్రంతో ప్రారంభమైన ఈ ప్రయాణం ఈరోజు కూడా నిరంతర ప్రతిజ్ఞతో కొనసాగుతోంది. సేవ , సుపరిపాలనతో నడిచే ప్రభుత్వం , 2047 నాటికి 'వికసిత్ భారత్ ' లక్ష్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తోంది. సమ్మిళిత అభివృద్ధి , సామాజిక సాధికారత ద్వారా ఈ నిబద్ధత ప్రజల జీవితాలను మారుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015లో 'ప్రగతి' ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించారు. రాష్ట్రాలు , కేంద్ర మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో నేరుగా, రియల్-టైమ్ సమీక్ష ద్వారా ప్రాజెక్టులు , పథకాలు, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఇది రూపుదిద్దుకుంది. దశాబ్ద కాలంలో , ప్రగతిని వేగవంతం చేయడానికి, ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఆలస్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడానికి, జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి సహాయపడింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ ... ప్రధాని స్థాయిలో విస్తృతమైన పర్యవేక్షణ కారణంగా 85 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆటంకాలు తొలిగిపోయి అభివృద్ధి వేగవంతమయ్యిందని తెలిపారు.

**NSD**

**SHILLONG ROJGAR MELA**

షిల్లాంగ్‌లోని స్టేట్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 20వ రోజ్‌గార్ మేళాలో, వివిధ ప్రభుత్వ శాఖల్లో కొత్తగా ఎంపికైన యువతకు కేంద్ర విదేశీ వ్యవహారాలు , చేనేత జౌళీ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా ఈరోజు 127 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

**NSD**

**NEPAL BHARATH**

నేపాల్‌కు భారత్ ఈరోజు 11 టన్నుల సహాయ సామగ్రిని పంపించింది. ఇందులో ఔషధాలు , ఫోరెన్సిక్ వస్తువులు , గుడారాలు, పరిశుభ్రత కిట్లు , స్లీపింగ్ బ్యాగులు , ఇతర నిత్యావసర వస్తువులు ఉన్నాయి. ఈ సహాయ సామగ్రిని నేపాల్ అధికారులకు అందజేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నేపాల్ కోలుకోవడానికి భారత్ తన మద్దతును కొనసాగిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

**DUSU ELECTIONS**

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP జయకేతనం ఎగురవేసింది. అధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి పదవులను ఏబీవీపీ గెలుచుకుంది. ఏబీవీపీకి చెందిన యశ్ దబాస్ అధ్యక్షుడిగా , రియా ఛావ్‌డీ కార్యదర్శిగా, లక్ష్య రాజ్ సింగ్ సంయుక్త కార్యదర్శిగా విజయం సాధించారు. ఇక ఉపాధ్యక్ష పదవిని స్వతంత్ర అభ్యర్థి దీపాంశు షోకీన్ కైవసం చేసుకున్నారు. డ్యూసు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఏబీవీపీ నాయకులను, విద్యార్థులను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

**NSD**

**ASIA SPORTS**

20వ ఆసియా క్రీడలు జపాన్‌లోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో అధికారికంగా ప్రారంభమయ్యాయి. రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలో జపాన్ రాజ కుటుంబం, క్రీడా అధికారులు, ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా అధ్యక్షుడు షేక్ జోవాన్ బిన్ హమద్ అల్ థానీ పాల్గొన్నారు. భారత్‌కు చెందిన 501 మంది సభ్యుల బృందానికి రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్, కబడ్డీ క్రీడాకారుడు పవన్ సెహ్రావత్ నేతృత్వం వహించారు. షాట్‌పుటర్ తేజిందర్‌పాల్ సింగ్ తూర్ స్థానంలో, పవన్ సెహ్రావత్ జెండా కోయెగా వ్యవహరించారు. మహిళల క్రికెట్‌లో నిన్న జపాన్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత జట్టు ఇప్పటికే సెమీఫైనల్స్‌కు చేరుకుంది. రేపు నిస్ షిన్‌లో జరిగే రెండో సెమీఫైనల్‌లో

భారత్, బంగ్లాదేశ్‌తో తలపడనుంది. టెక్బాల్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో భారత్‌కు చెందిన క్విన్సీ డిసౌజా 1-2 తేడాతో ఇండోనేషియాకు చెందిన ఇమా సుమయా చేతిలో ఓటమి పాలైంది. రేపు కాంస్య పతకం కోసం జపాన్‌కు చెందిన యుయినా సకామోటోతో క్విన్సీ తలపడనుంది.

**NSD**

**PM MP INCIDENT**

మధ్యప్రదేశ్‌లోని అగర్ మాల్వా జిల్లాలో జరిగిన ప్రమాదంలో పలువురు మృతి చెందడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సోషల్ మీడియా వేదికగా ప్రధాని తన సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల చొప్పున పరిహారం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

**NSD**

**VISAKHAPATNAM**

ప్రజా సేవను , జాతీయ అభివృద్ధికి కృషి చేయడాన్ని తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖపట్నంలో జరిగిన 20వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో మంత్రి పాల్గొని , నూతనంగా ఎంపికైన 200 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

**NSD**

**DHAKA SECURITY**

ఢాకాలో వరుసగా చోటు చేసుకుంటున్న బాంబు పేలుళ్లు , బస్సులకు నిప్పుపెట్టిన సంఘటనల దృష్ట్యా రాజధాని వ్యాప్తంగా భద్రతను తీవ్రంగా పటిష్టం చేశారు. ఈ సందర్భంగా డిటెక్టివ్ బ్రాంచ్ చీఫ్ , అదనపు పోలీస్ కమిషనర్, ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ ఎండీ షఫీకుల్ ఇస్లాం మాట్లాడుతూ... 200 కంటే ఎక్కువ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి , నగరంలోని ప్రధాన ప్రవేశ మార్గాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు.

**NSD**

**NEPAL FINANCE MINISTER**

భారత్, నేపాల్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుకోవడానికి ఈ వేదిక కీలకమైందని నేపాల్ ఆర్థిక మంత్రి డాక్టర్ స్వర్ణిమ్ వాగ్లే తెలిపారు. న్యూఢిల్లీలో రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ నిర్వహించిన 'గ్లోబల్ ఆర్డర్‌లో భారత్-నేపాల్ సంబంధాల పునర్నిర్మాణం' అనే అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ వాగ్లే మాట్లాడుతూ ... కనెక్టివిటీ, ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాముఖ్యతను చెప్పారు.

**NSD**

**PM ROZGAR MELA**

Prime Minister Narendra Modi today distributed more than 51 thousand appointment letters to newly appointed youth in various Government Organisations at the 20th Rozgar Mela this afternoon through video conferencing. Speaking on the occasion, Mr Modi said that in recent years, the Central government has consistently focused on equipping the youth with the skills and opportunities needed to prepare for the future.

**[S/B - PM - 51 ROZGAR - 30 SECS]**

Prime Minister Modi said the government is also working to rapidly expand employment opportunities in the private sector. He said, with this objective, the Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana has been launched with an outlay of around one lakh crore. The scheme is expected to enable nearly two crore young people to enter the workforce for the first time.

Prime Minister Modi said that India has signed Free Trade Agreements with nearly 40 countries in the past few years, which is opening new doors of opportunity for the country's youth. He said, such trade agreements pave the way for new partnerships and markets for country's entrepreneurs, and create new career possibilities for the youth. Prime Minister Modi said that India is today the world's third largest startup ecosystem.

**[S/B-PM-ECO SYSTEM-27 SECS]**

**SANJIO DP-I 19.09.2026**

**PREZ-JUDGE APPOINTMENT**

President Droupadi Murmu has appointed 14 Judicial Officers as Judges and Additional Judges of Delhi, Jammu and Kashmir, Ladakh, Jharkhand and Karnataka High Courts. The Ministry of Law and Justice said that the appointments have been made after consultation with the Chief